## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

**జాతీయ తెలుగు దిన పత్రిక**






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 217 | బుధవారం 12 ఆగస్టు 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# సుదర్శన్ రెడ్డి సంస్కరణ సభ హాజరైన కేటీఆర్ హరీష్ రావు,

**పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకాల తో కన్నీటి పర్యంతమైన హరీష్ రావు**

**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్ర తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సుదర్శన్ రెడ్డి సంతాప సభలో పాల్గొన్న ఆయన దివంగత నేత చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమ రోజుల్లో వారిద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు అమరవీరుల స్థూపం వద్ద ఘర్షణ ప్రాణాలు కాపాడిన క్షణాలు తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో జరిగిన ఒక కీలక సంఘటనను హరీష్ రావు ఈ సందర్భంగా సభలో పంచుకున్నారు ఒక ఉద్యమకారుడు అమరుడైతే ఆయన అంతిమ యాత్రను డీసీఎం వాహనంపై నిర్వహిస్తున్నాం. వరంగల్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకోగానే పోలీసులకు ఉద్యమకారులకు మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది ఆ తోపులాటలో నేను డీసీఎం పైనుంచి కిందపడిపోయాను. సరిగ్గా అదే సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి నన్ను తన చేతుల్లోకి పట్టుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆ రోజు నేరుగా నేలపై పడి ఉంటే తీవ్ర గాయాలయ్యేవి' అని గుర్తు చేసుకున్నారు కాలం చేసిన విచిత్రం ఆసుపత్రి జ్ఞాపకాలు ప్రమాదం జరిగిన వెంటనే సుదర్శన్ రెడ్డి తనను ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారని హరీష్ రావు తెలిపారు. మొన్న సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రిలో చేరారని తెలియగానే నేను, కేటీఆర్ హుటాహుటిన పరుగెత్తుకుంటూ వెళ్లాం. తీరా అక్కడకు వెళ్లాక నాకు ఆనాటి సంఘటన గుర్తుకొచ్చింది ఏ ఆసుపత్రి కైతే ఆ రోజు నన్ను కాపాడి సుదర్శన్ రెడ్డి తీసుకెళ్లాడో, అదే ఆసుపత్రిలో ఆయన ఆస్పత్రిలో మరణించాడని కన్నీటిపర్యంతమయ్యారు పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంతాప సభలో వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీశ్‌రావు ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పనున్నారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించనున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా కేటీఆర్ హరీశ్‌రావు స్మరించుకోనున్నారు పార్టీ బలోపేతానికి ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకోనున్నారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు. సంతాప సభకు బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ముఖ్య నేతలు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. దీంతో నల్లబెల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల సందడి నెలకొంది. కాగా ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నల్లబెల్లిలోని పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు తాజాగా కేటీఆర్ హరీశ్‌రావు కూడా సంతాప సభకు,హాజరవుతుండటంతో పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అండగా నిలుస్తున్నట్లు పార్టీ వర్గాలు



పేర్కొంటున్నాయిరాలు, ద్వితీయ కుమారుడు చిన్న ఓబులప్ప 4.70 ఎకరాలు, తృతీయ కుమారుడు రామచంద్రప్ప 6.10 ఎకరాలు భూమిని ఇచ్చారన్నారు. ఆడ బిడ్డకు భూమి ఇవ్వలేదని, అప్పట్లో విభాగాల దస్తావేజులాంటివి ఏమి లేకుండానే పంపకాలు చేసుకున్నారు. ముగ్గురు కొడుకులకు భూమిని సమానంగా పంచలేదని, మేము ఏరోజు ఎవరిని ఏమీ అనలేదని, అప్పట్లో సరి సమానంగా భాగాలు వేయలేదని, 1.4 ఎకరా భాగం ఎందుకు వదులుకోవాలని ఇందులో మా మేనత్త కూడా భూమిలో నా భాగం నాకు కావలసిందే అని కోర్టుకు వెళ్ళారు. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రామచంద్రప్ప 6.10 ఎకరాలు తన ఇద్దరు కుమార్తెలకు తలా 3.05 ఎకరాల ప్రకారం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసాడన్నారు. మా మీదనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి రక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని యోగీశ్వర తెలిపారు.

## మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ప్రమాదం. ఏఎస్సైకి గాయం.





**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 11.** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీస్ స్టేషన్‌లో సీలింగ్ పెచ్చులు ఊడిపడి ఏఎస్సై శ్రీనివాసరావు భుజానికి గాయమైంది. వెంటనే సిబ్బంది ఆయనను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. శిథిలావస్థలో ఉన్న భవనం కారణంగా సిబ్బంది ఆందోళనకు గురయ్యారు.

## హకీంపేట్లో ఇండస్ట్రియల్ కారిడార్ ముందు బీఆర్ఎస్ నిరసన



**పాల్గొన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి** రన్ న్యూస్:వికారాబాద్: కొడంగల్: హకీంపేట్,లగచర్ల, పోలేపల్లి గ్రామాల అమాయక రైతుల వద్ద నుంచి భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుని, ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్ల రూపాయల భూవ్యాపారాలకు పాల్పడుతున్నరని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజల ముందుకు తీసుకురావడమే ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భూమి 10 ఎకరాలు ఉంటే నష్టపరిహారం 2 ఎకరలకే ఇచ్చి మిగతా భూమికి నకిలీ పాసుపుస్తకాలు సృష్టించి స్థానిక కాంగ్రెస్ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించి విజిలెన్స్,సీబీఐ ఎంక్వయిరి వేసి అక్రమంగా పట్టా పాస్ పుస్తకాలు సృష్టించి రైతులకు దక్కాల్సిన డబ్బులను అక్రమంగా దోసుకుంటున్న స్థానిక కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూ అక్రమాలకు పాల్పడ్డ వారిని తక్షణమే ప్రభుత్వంచర్యలు తీసుకొవాలని లేని ఎడల వికారాబాద్ కలెక్టర్ కార్యాలయన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం నుండి భారత్ వైదొలగాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు**




**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** భారత వ్యవసాయ రంగాన్ని నష్టం కలిగించే అమెరికా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం నుండి భారత్ వైదొలగాలని డిమాండ్తో సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం మరియు కార్మిక సంఘాలు సంయుక్తంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఇచ్చిన జైల్ బరో కార్యక్రమంలో భాగంగా ఈరోజు తెలంగాణ రైతు సంఘం యుఎస్ఎఫ్ఐ సంయుక్తంగా తెలంగాణ రైతు భవనం అబ్బనికుంట నుండి వెంకటురమ థియేటర్ వరకు ప్రదర్శన నిర్వహించి వెంకటురమ జంక్షన్ లో ఆందోళన రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ అమెరికా భారత్ కుదుర్చుకోనున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వలనవిదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి ల పై పన్నులు ఉపసంహరించుకోవడం వలన మన దేశంలోకి కారు చవకగా దిగుమతి అయ్యే ఆహార ఉత్పత్తులతో దేశీయ ఉత్పత్తుల ధరలు ఘననీయంగా పడిపోయి మన రైతులకు కనీసం పంటలపై పెట్టుబడులు కూడా చేతికి రాక రైతులు పూర్తిగా దివాలా తీసి వ్యవసాయాన్ని వదిలేసే ప్రమాదం ఉందని అందుకే తక్షణమే భారత్ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం నుండి వైదొలగాలని చందర్ రావు డిమాండ్ చేశారు ఈ రాస్తారోకో వల్ల ట్రాఫిక్ భారీగా నిలిచిపోయి రవాణాకు అంతరాయం ఏర్పడింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాషిపాక రమేష్ కోశాధికారి సంపత్ కుమార్ నాయకులు నర్సయ్య శంకర్ రావు ఆనందరావు పెండ్లి కొమురెల్లి వీరమల్లు శ్రీనివాస్ యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఆకుల మనోజ్ రాజేష్ నాయక్ జయకృష్ణ సూరజ్ శివ మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు ఇట్లు బాషిపాక రమేష్ ఉపాధ్యక్షులు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ 8106497646

## పాదయాత్రను విజయవంతం చేయాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ,జిల్లా కార్యవర్గ సభ్యుడు, సురేష్కుమార్**



**రన్ న్యూస్:వికారాబాద్:** కొడంగల్:సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రకు ముఖ్యఅతిథిగా పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ వికారాబాద్ సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్,మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడు గంటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మంగళవారం నాడు సమావేశంలో మాట్లాడుతూ నేడు కోడంగల్ లో అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రారంభమయ్యే సిపిఐ పాదయాత్రకు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారం కోసం ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సుదర్శన్ రెడ్డి సంస్కరణ సభ హాజరైన కేటీఆర్ హరీష్ రావు,

**పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకాల తో కన్నీటి పర్యంతమైన హరీష్ రావు**



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్ర తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సుదర్శన్ రెడ్డి సంతాప సభలో పాల్గొన్న ఆయన దివంగత నేత చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమ రోజుల్లో వారిద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు అమరవీరుల స్థూపం వద్ద ఘర్షణ ప్రాణాలు కాపాడిన క్షణాలు తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో జరిగిన ఒక కీలక సంఘటనను హరీష్ రావు ఈ సందర్భంగా సభలో పంచుకున్నారు ఒక ఉద్యమకారుడు అమరుడైతే ఆయన అంతిమ యాత్రను డీసీఎం వాహనంపై నిర్వహిస్తున్నాం. వరంగల్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకోగానే పోలీసులకు ఉద్యమకారులకు మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది ఆ తోపులాటలో నేను డీసీఎం పైనుంచి కిందపడిపోయాను. సరిగ్గా అదే సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి నన్ను తన చేతుల్లోకి పట్టుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆ రోజు నేరుగా నేలపై పడి ఉంటే తీవ్ర గాయాలయ్యేవి' అని గుర్తు చేసుకున్నారు కాలం చేసిన విచిత్రం ఆసుపత్రి జ్ఞాపకాలు ప్రమాదం జరిగిన వెంటనే సుదర్శన్ రెడ్డి తనను ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారని హరీష్ రావు తెలిపారు. మొన్న సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రిలో చేరారని తెలియగానే నేను, కేటీఆర్ హుటాహుటిన పరుగెత్తుకుంటూ వెళ్లాం. తీరా అక్కడకు వెళ్లాక నాకు ఆనాటి సంఘటన గుర్తుకొచ్చింది ఏ ఆసుపత్రి కైతే ఆ రోజు నన్ను కాపాడి సుదర్శన్ రెడ్డి తీసుకెళ్లాడో, అదే ఆసుపత్రిలో ఆయన ఆస్పత్రిలో మరణించాడని కన్నీటిపర్యంతమయ్యారు పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంతాప సభలో వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీశ్‌రావు ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పనున్నారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా కేటీఆర్ హరీశ్‌రావు స్మరించుకోనున్నారు పార్టీ బలోపేతానికి ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకోనున్నారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు. సంతాప సభకు బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ముఖ్య నేతలు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. దీంతో నల్లబెల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల సందడి నెలకొంది. కాగా ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నల్లబెల్లిలోని పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు తాజాగా కేటీఆర్ హరీశ్‌రావు కూడా సంతాప సభకు,హాజరవుతుండటంతో పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అండగా నిలుస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి హరీశ్‌రావు స్మరించుకోనున్నారు పార్టీ బలోపేతానికి ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకోనున్నారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు. సంతాప సభకు బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ముఖ్య నేతలు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. దీంతో నల్లబెల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల సందడి నెలకొంది. కాగా ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నల్లబెల్లిలోని పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు తాజాగా కేటీఆర్ హరీశ్‌రావు కూడా సంతాప సభకు,హాజరవుతుండటంతో పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అండగా నిలుస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయిరాలు, ద్వితీయ కుమారుడు చిన్న ఓబులప్ప 4.70 ఎకరాలు, తృతీయ కుమారుడు రామచంద్రప్ప 6.10 ఎకరాలు భూమిని ఇచ్చారన్నారు. ఆడ బిడ్డకు భూమి ఇవ్వలేదని, అప్పట్లో విభాగాల దస్తావేజులాంటివి ఏమి లేకుండానే పంపకాలు చేసుకున్నారు. ముగ్గురు కొడుకులకు భూమిని సమానంగా పంచలేదని, మేము ఏరోజు ఎవరిని ఏమీ అనలేదని, అప్పట్లో సరి సమానంగా భాగాలు వేయలేదని, 1.4 ఎకరా భాగం ఎందుకు వదులుకోవాలని ఇందులో మా మేనత్త కూడా భూమిలో నా భాగం నాకు కావలసిందే అని కోర్టుకు వెళ్ళారు. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రామచంద్రప్ప 6.10 ఎకరాలు తన ఇద్దరు కుమార్తెలకు తలా 3.05 ఎకరాల ప్రకారం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసాడన్నారు. మా మీదనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి రక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని యోగీశ్వర తెలిపారు.

## తెలంగాణలో చేయూత పింఛన్‌కు కొత్త దరఖాస్తు ఫారం విడుదల చేసిన ప్రభుత్వం.




**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 11.** వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు సహా 7 కేటగిరీలకు అవకాశం.ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, బ్యాంక్ పాస్‌బుక్ వివరాలు తప్పనిసరి.కేటగిరీని బట్టి మరణ ధ్రువీకరణ,యు డి ఐ డి, టెక్స్‌టైల్స్, ఎక్సైజ్ శాఖ సర్టిఫికెట్లు సమర్పించాలి.కుటుంబ ఆస్తులు, వాహనం, ఉద్యోగం, ఇతర పింఛన్లపై దరఖాస్తుదారు డిక్లరేషన్ ఇవ్వాలి.ఆగస్టు 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించిన ప్రభుత్వం...

# రైతుల సాగునీటి సమస్యపై స్పందించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు..

లక్నవరం సరస్సు నుంచి పంట

కాలువలకు నీటిని విడుదల చేయిస్తానని హామీ...

**ములుగు ఆగస్టు 11,( రన్ న్యూస్ )** 11.08.2026 మంగళవారం అనగా ఈరోజున గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని తన నివాసం వద్ద మండలంలోని రైతుల సాగునీటి సమస్యలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. లక్నవరం సరస్సులో నీరు అందుబాటులో ఉన్నందున, అక్కడి నుంచి పంట కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడేలా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు జిల్లా అధ్యక్షులు అశోక్ గారు కోరడం జరిగింది. రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న అశోక్ గారు వెంటనే స్పందించారు. మండలంలోని రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నందున లక్నవరం సరస్సు నుంచి పంట కాలువల ద్వారా సాగునీటిని సంబంధిత అధికారులతో మాట్లాడి విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీటి పరిస్థితిని పర్యవేక్షిస్తూ, పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను కోరుతామని అన్నారు. రైతుల సమస్యలను తెలుసుకొని, వారి ఇబ్బందులకు వెంటనే స్పందించడం అభినందనీయమని పలువురు రైతులు



పేర్కొన్నారు. పంటలు చేతికొచ్చే వరకు రైతులకు అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అశోక్ గారు తెలిపారు.

## మార్కాపురంలో మెగా ఉచిత వైద్య శిబిరం

ఆగస్టు 13న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహణ

ఆస్టర్ హాస్పిటల్స్ నిపుణుల వైద్య సేవలు -- జుజ+, స్కానింగ్, ఉచిత మందులు

**మార్కాపురం, ఆగస్టు 11 (రన్ న్యూస్):** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ మార్కాపురం ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ గురువారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. తర్లుపాడు రోడ్డులోని కేఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఈ శిబిరం జరగనుంది. ఈ శిబిరంలో ఒంగోలుకు చెందిన ఆస్టర్ హాస్పిటల్స్ వైద్య నిపుణులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు, వైద్యుల సలహాలు అందించనున్నారు. న్యూరాలజీ, కార్డియాలజీ, జనరల్ ఫిజీషియన్ విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అలాగే ఉచిత వైద్య పరీక్షలు, ఈసీజీ, స్కానింగ్, వైద్యుల సలహాలు, అవసరమైన మందుల పంపిణీ వంటి సేవలు అందించనున్నారు. మార్కాపురం పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.వి. జగన్ బాబు -- 98850 21929, జోన్--2 చైర్మన్ టి.వి. రామకృష్ణారావు 85008 51064, లయన్స్ క్లబ్ కార్యదర్శి బి.వి. రంగయ్య -- 94400 12125, కోశాధికారి ఎ.వి. నారాయణరెడ్డి -- 83099 28365 ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.




## రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని వరుణ యాగం



**హైదరాబాద్, ఆగస్టు 11: రన్ న్యూస్ ప్రతినిధి** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ నిర్వహించిన వరుణ యాగం పూర్ణాహుతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వరుణ దేవుడిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు, యాగ కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు కురిసి సాగునీటి వనరులు నిండాలని, రైతులకు మంచి పంటలు పండాలని, ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాలోత్ రాందాస్ నాయక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ తదితర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ములుగు--ఘన్‌పూర్ ప్రాంతానికి సాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి



**రామప్ప లక్నవరం కాలువల పనులను వేగవంతం చేయాలి ::** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం ములుగు ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు--ఘన్‌పూర్ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, ఫీడర్ కాలువల ద్వారా నీటి సరఫరా, రామప్ప లక్నవరం కాలువల పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ములుగు--ఘన్‌పూర్ ప్రాంతానికి నీరు చేరేందుకు రామప్ప జలాశయంలో అవసరమైన నీటి మట్టం నిర్వహణ, ఫీడర్ ఛానల్ల ద్వారా నీటి ప్రవాహం జరిగే విధానం, ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులు మంత్రికి వివరించారు. త్రాగునీరు సకాలంలో అందేలా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రామప్ప లక్నవరం కాలువల పనులు, కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, కాలువల విస్తరణ, మరమ్మతు పనుల పురోగతిపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. ములుగు--ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న నీటిపారుదల అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ మోహన్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్ చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు ఈఈ నారాయణ, భూపాలపల్లి ఈఈ రాము, ప్రజా ప్రతినిధులు, సంబంధిత డీఈలు, జేఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం.. ఐటీడీఏ ముట్టడి

**వెంకటాపురం, ఆగస్టు 11 (రన్ న్యూస్):** ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం ఆగస్టు 17న ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు



యాసం రాజు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో వన్ ఆఫ్ సెవెంటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, జీవో నంబర్ 3ను పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులు, చట్టాలను పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో భూమి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వన్ ఆఫ్ సెవెంటీ చట్టం బలహీనపడితే ఏజెన్సీ ప్రాంతాల్లో భూస్వాములు, పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తల ప్రవేశంతో ఆదివాసీల హక్కులకు భంగం కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రాష్ట్రంలో ఆదివాసీలు సాగు చేస్తున్న సుమారు 8 లక్షల ఎకరాలకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "5వ షెడ్యూల్ ప్రాంతం.. మా భూమి.. మా హక్కు" అనే నినాదంతో ఆగస్టు 17న జరిగే ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రవణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధబోయిన సర్వేశ్వరరావు, కుచ్చింటి చిరంజీవి, బొగ్గుల బిక్షపతి, ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోర్స నరసింహమూర్తి, జిల్లా అధ్యక్షుడు మహేష్, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనేం సాయి, జిల్లా అధ్యక్షుడు పూనేం ప్రతాప్, తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనేం రామచందర్, ఆదివాసీ అడ్వకేట్ చింత సమ్మయ్య, పూనేం సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయం హుస్నాబాద్ పట్టణం

వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి

వలస శంకరయ్య జ్ఞాపకార్థం వాలీబాల్ నెట్టు స్కిప్పింగ్ టెన్నిస్కై పంపిణీ చేసిన

దండి లక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్ హుస్నాబాద్




**హుస్నాబాద్ ఆగస్టు 11 (రన్ న్యూస్)** హుస్నాబాద్ పట్టణంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మేరా యువభారత్ (మైభారత్ ) మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్షవాడ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు ఒకటో తారీకు నుండి 15 వరకు సిద్దిపేట జిల్లా స్థాయి స్వచ్ఛత పక్షవాడ కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛభారత్ పరిసరాల పరిశుభ్రతతో విద్యార్థుల పాత్రను అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు గెలుపొందిన విజేతలకు హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది అదేవిధంగా వలస శంకరయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు వాలీబాల్ నెట్టు స్కిప్పింగ్ తెన్ని కాయిన్ వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆమె విద్యార్థులతో అన్నారు క్రమశిక్షణ గల విద్యార్థులుగా పాఠశాలకు చదువులో రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకోవాలని ఆమె విద్యార్థులతో అన్నారు చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు పడతారని తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు కృషి చేయాలని అన్నారు మహాత్మా గాంధీ జి స్వచ్ఛ తో పాటు పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలగన్నారు భరతమాతను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దేశానికి సేవ చేయడం మనందరి బాధ్యత అని విద్యార్థులతో అన్నారు నేను పరిశుభ్రత పట్ల ఎల్లప్పుడు నిబద్ధతతో ఉంటాన నేను పరిశుభ్రతతో కోసం నా సమయాన్ని కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేసినట్టు వారు విద్యార్థులతో తెలిపారు హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతమైన పట్టణాన్ని తీర్చినందుకు కృషి చేస్తున్నట్టు ఆమె తెలిపారు స్వచ్ఛతమైన పట్టణ కోసం ప్రజలు విద్యార్థులు మేధావులు అందరూ కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు

## కామ్రేడ్ మంద బాబు ఆకస్మిక మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

అమరజీవి మంద బాబు మృతదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు

వేసి ఘనంగా నివాళి అర్పించిన నాయకత్వం



**వర్ధన్నపేట ఆగస్టు 11 (రన్ న్యూస్)** కామ్రేడ్ మంద బాబు ఆకస్మిక మరణం ఎంసీపీఐ(యు) పార్టీకి, ప్రజా పోరాటాలకు తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. వర్ధన్నపేట మండలంలో ఇల్లంద గ్రామంలో ఎం సి పి ఐ (యు) వరంగల్ డివిజన్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ మంద బాబు ఆకస్మికంగా గుండెపోటుకు గురై అమరుడైన సందర్భంగా ఆయన మృతదేహాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనే కుమారస్వామి కన్నం వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ డివిజన్ కార్యదర్శి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు కనకం సంధ్య గడ్డం నాగార్జున మాస్ సావిత్రి మాలోత్ సాగర్ బాసిపాక రమేష్ తదితరులు పూలమాలలు వేసి ఎర్ర శాలువా పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మంద బాబు ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం జిల్లా పార్టీని కలిచి వేసిందని తన జీవిత కాలము అంతా పార్టీ కోసం పనిచేశాడని ఎన్ని కష్టాలు వచ్చినా నమ్ముకున్న సిద్ధాంతం కోసం కడవరకు నిలబడ్డాడని అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అడుగుజాడల్లో మొక్కవోని ధైర్యంతో నీతిగా నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతు గా నిలబడ్డాడని అలాంటి వ్యక్తి మరణించడం ఎంతో తీరని లోటని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మంద బాబు భార్య కుమారులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ మండల నాయకులు గుగులోత్ అరుణ్ నాయక్ బత్తిని కుమారస్వామి ఉడుత గణేష్ కొట్టూరి కరుణాకర్ బిక్షపతి కాజా మియా సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కరంచంద్ ఆధ్వర్యంలో గురువారం వాహనాల వేలం.



**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 11.** తేదీ 13.08.2026 అనగా గురువారం రోజున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కరంచంద్ సమక్షంలో బహిరంగ వేలం వేయబడుతుంది. ఈ వాహనాలు వివిధ కేసులలో అనగా నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా కేసులలో పట్టుబడినటువంటి 17 ద్విచక్ర వాహనాలు కలవు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనగలరు.వాహనాలకు వేలంలో పాల్గొనే వారు వాహనం ధరలో సగం రూపాయలను ఈ ఎండి గా, ఒక్కొక్క వాహనానికి విడివిడిగా గురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా మనవి.

## జనసేన పార్టీలో చేరిన కరాటే ప్రభాకర్.




**రన్ న్యూస్ :ఆగస్ట్. 11.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** గత ముప్పై సంవత్సరలుగా,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో,ఉన్న లేకున్నా పని చేసిన తనకు ఎలాంటి గుర్తింపు ఇవ్వక పోవడం జనసేన పార్టీ లోకి చేరినట్లు,కరాటే ప్రభాకర్ తెలిపడం జరిగింది. వరంగల్ పట్టణం భూపేష్ నగర్ లో,ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో, జనసేన పార్టీ నాయకులు, కరాటే ప్రభాకర్ ఇతర నాయకులు పాల్గొని, ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో, కి వచ్చి మూడు సంవత్సరలు అయిన,పార్టీ ని నమ్ముకొని కొన్ని ఏండ్ల నుండి ఉంటున్న కార్యకర్తలకు,ఎలాంటి గుర్తింపు లేదని వెల్లడించారు.తాను గత ముప్పై సంవత్సరాల నుండి పార్టీ అధికారం లో లేకున్నా పనిచేసానని గౌరవం దక్కకపోవడం తో జనసేన పార్టీ లోకి వెళ్లినట్లు, వారు పేర్కొన్నారు.

## కెనడా దేశ పార్లమెంట్ ను సందర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 11.** విదేశీ పర్యటనలో భాగంగా కెనడా దేశంలోని పార్లమెంట్ ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి కుమారుడు అవియుక్త్ రెడ్డి తో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా కెనడా పార్లమెంట్ యొక్క ఎగువ సభ(సెనేట్) మరియు దిగువ సభ ( హౌస్ ఆఫ్ కామన్స్ ) విశిష్టతలను అక్కడి అధికారులను తెలుసుకున్నారు.

# సీఎం సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి





**కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**
**వరంగల్ సిపి శ్వేతతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**హనుమకొండ/పరకాల: ఆగస్టు 11( రన్ న్యూస్)** పరకాలలో ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం పరకాలలో సీఎం పర్యటన నేపథ్యంలో ప్రతిపాదిత హెలిప్యాడ్, సభా వేదిక, వాహనాల పార్కింగ్, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద సీఎం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ప్రతిపాదిత హెలిప్యాడ్ కోసం లలితా కన్వెన్షన్ హాల్ సమీపంలోని స్థలాన్ని, సభా వేదిక, వాహనాల పార్కింగ్ కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అంగడి స్థలాలను పరిశీలించారు. సభకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున వాహనాల రాకపోకలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, సీఎం పర్యటనలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెలిప్యాడ్ నుంచి సీఎం ప్రయాణించే మార్గం, ఆసుపత్రి ప్రారంభోత్సవం, సభా వేదిక, ప్రజల రాకపోకలు, పార్కింగ్, రహదారులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ, సీఎం భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ హెలిప్యాడ్, రూట్ మ్యాప్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన భద్రతా ప్రణాళిక అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం సీఎం పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ ప్రణాళికపై కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ రవి, డీఆర్డీవో మేన శ్రీను, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ఆర్అండ్‌బీ ఎస్ఈ సురేష్ బాబు, ఈఈ దేవిక, టీడబ్ల్యూఐడీసీ ఈఈ అరుణ్ కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, పరకాల మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పవన్, ఏసీపీ సతీష్ బాబు, పరకాల సీఐ క్రాంతి కుమార్, కౌన్సిలర్లు శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి విద్యార్థుల అడుగులకు అండగా ఉమామహేశ్వర్ రెడ్డి

**-స్నేహలత దంపతుల ముందడుగు.**
**రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఆధ్వర్యంలో రూ.50 వేల విలువైన షూస్ పంపిణీ ,125 మంది విద్యార్థులకు ప్రయోజనం.**




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 11.** విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి ఆరోగ్యం, సౌకర్యం, ఆత్మవిశ్వాసానికి తోడ్పడటమే లక్ష్యంగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఉమామహేశ్వర్ రెడ్డి--స్నేహలత దంపతుల నేతృత్వంలో రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఆధ్వర్యంలో పాఠశాలలోని 125 మంది విద్యార్థులకు సుమారు రూ.50 వేల విలువైన షూస్‌ను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టి. బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు షూస్ అందజేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు తేజావత్ జయ అధ్యక్షత వహించారు. హనుమకొండ రోటరీ క్లబ్ అధ్యక్షులు వంగ రాజిరెడ్డితో పాటు రోటరీ క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డాక్టర్ టి.బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా విద్యపై మరింత ఆసక్తి కలిగించవచ్చని అన్నారు. సమాజంలోని వివిధ వర్గాల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు సేవ చేయడం గొప్ప సామాజిక బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోటరీ క్లబ్‌ను ఆయన అభినందించారు. హనుమకొండ రోటరీ క్లబ్ అధ్యక్షులు వంగ రాజిరెడ్డి మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో తమ సంస్థ వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పడాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల విద్యార్థులకు షూస్ అందించడం వల్ల పాఠశాలకు ప్రతిరోజూ క్రమబద్ధంగా, సౌకర్యవంతంగా హాజరు కావడానికి ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు తేజావత్ జయ అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి సహాయం అందిస్తున్న రోటరీ క్లబ్‌కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞానశాస్త్ర సంబంధిత కార్యక్రమాలు, సామాజిక అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు తమలోని ప్రతిభను వెలికితీసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలాఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమం ద్వారా పాఠశాలలో చదువుతున్న 125 మంది విద్యార్థులకు రూ.50 వేల విలువైన షూస్ అందాయి. కొత్త షూస్ అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. విద్యార్థులు రోటరీ క్లబ్ ప్రతినిధులకు, దాతలు ఉమామహేశ్వర్ రెడ్డి స్నేహలత రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు అందించే సహకారం ఎంతో విలువైనదని అవయవ దాతల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొన్ రెడ్డి మల్లారెడ్డి తెలిపారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందించడం ద్వారా వారి కుటుంబాలపై కొంత ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచవచ్చని గ్రామ సర్పంచ్ అనిత మొగిలి అన్నారు. ఉమామహేశ్వర్ రెడ్డి--స్నేహలత దంపతులు రోటరీ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి నాణ్యమైన షూస్ అందించడం అభినంద నీయమని పలువురు పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు సమాజం కూడా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు మట్టపల్లి ప్రభాకర్ రావు, పన్యాల రవీందర్ రెడ్డి, సీతారామారావు ,ఎం. రామారావు, మండ వేణు, రామ హరిప్రసాద్, గంగోజుల నరేష్ ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుధాకర్ రెడ్డి, రమేష్,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దాతలు ఉమామహేశ్వర్ రెడ్డి స్నేహలత మరియు మండ వేణులను ఘనంగా సత్కరించారు.

## సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం..


**కాంగ్రెస్ శ్రేణులకు ఫ్‌జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపు**



**ములుగు (రన్ న్యూస్ )** తేది: 11.08.2026 మంగళవారం అనగా ఈరోజున గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు విచ్చేసి ఈ నెల 16న ములుగు జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ములుగు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పార్టీ నాయకులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేయడం ద్వారా ములుగు జిల్లా కాంగ్రెస్ శ్రేణుల ఐక్యత, బలాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా కార్మికశాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య గార్లతో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**ప్రత్యేక పంచాయతీ సాధన కమిటీ చైర్మన్ కొండా చరణ్**



**చర్ల, ఆగస్టు 11(రన్ న్యూస్) :** చర్ల మండలంలోని లింగాపురం పంచాయతీ పరిధిలో ఉన్న లింగాపురం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ లింగాపురం గ్రామ ప్రత్యేక గ్రామ పంచాయతీ సాధన కమిటీ చైర్మన్ కొండా చరణ్ మంగళవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ.. ప్రస్తుత లింగాపురం గ్రామ పంచాయతీ పరిధిలో లింగాపురం, లింగాపురంపాడు అనే రెండు గ్రామాలు ఉన్నాయని తెలిపారు. లింగాపురం గ్రామంలో సుమారు 700 మంది జనాభా, 464 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. అయితే పంచాయతీ ప్రజాప్రతినిధుల్లో ఉపసర్పంచ్ మినహా మిగిలిన వారిలో అత్యధికులు లింగాపురంపాడు గ్రామానికి చెందిన వారేనని తెలిపారు. దీంతో లింగాపురం గ్రామ అభివృద్ధిపై చిన్నచూపు పడుతోందని, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు తగినంత చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ జనాభా, ఓటర్ల సంఖ్య తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటే లింగాపురం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ప్రస్తుత లింగాపురం గ్రామ పంచాయతీ నుంచి లింగాపురం గ్రామాన్ని వేరు చేసి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటుతో గ్రామ అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. లింగాపురం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని కొండా చరణ్ స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో లింగాపురం గ్రామంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యంగా పోరాడి ప్రత్యేక గ్రామ పంచాయతీని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

## బీసీ, బహుజన ఉద్యమ నాయకుడు డ్యాగల శ్రీనన్న ను పరామర్శించిన పి ఆర్ ముదిరాజ్ సేవా సమితి నాయకులు

**పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్**



**నర్సంపేట ఆగస్టు 11 (రన్ న్యూస్)** ఇటీవల కాలంలో బెంగళూరులో జరిగిన అఖిల భారత జాతీయ బీసీ మహాసభల కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో అనుకోని రీతిలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కాలు జారి కింద పడిపోవడంతో తలకు, కాలుకు దెబ్బ తగలడం జరిగింది. డ్యాగల శ్రీనన్న నర్సంపేట పట్టణంలోని తన నివాసానికి వచ్చిన విషయం తెలుసుకున్న పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు ధోనీ చేరాలు ముదిరాజ్ లు నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించడం జరిగిందన్నారు. అనంతరం దండు చిరంజీవి మాట్లాడుతూ డ్యాగల శ్రీనన్న లాంటి అభ్యుదయ భావజాలం కలిగిన ఉద్యమ నేతకు ఇలా జరగడం బాధాకరంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల బహుజనులకు అందుబాటులో ఉండే బీసీ బహుజన నాయకుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ త్వరగా కోలుకొని బహుజనుల మధ్యకు రావాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, పిఆర్ ముదిరాజ్ సేవా సమితి పట్టణ అధ్యక్షుడు ధోని చేరాల ముదిరాజ్, దుగ్గొండి మండల కార్యదర్శి పొన్నం రాజు ముదిరాజ్, నాయకులు దండు రమేష్ ముదిరాజ్, గంగరబోయిన నవీన్ ముదిరాజ్ తదితరలు పాల్గొన్నారు.

## శ్రావణ మాసం మంచి ముహూర్తాలు ఎప్పుడంటే?



**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 11.** శ్రావణ మాసం మంచి ముహూర్తాలు ఎప్పుడంటే? శుభకార్యాలకు నెలవైన శ్రావణ మాసం రాబోతోంది. ఈ ఏడాదిలో ఆగస్టు 13 నుండి సెప్టెంబర్ 11 వరకు శ్రావణం కొనసాగుతుంది. ఈ నెలలో మంచి ముహూర్తాలు భారీగానే ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు. ఈ నెలలో 16, 17, 20, 21, 22, 23, 26, 27, 28, 29, 30 తేదీ వరకు, సెప్టెంబరులో 3, 4, 5, 8, 10, 11, 13, 14 తేదీలలో అన్ని శుభ ముహూర్తాలేనని అంటున్నారు. దీంతో పెళ్లిళు ్లు, నిశ్చితార్థాలు, గృహ ప్రవేశాలు పెద్ద ఎత్తున జరగనున్నాయి. ఈ సీజన్‌లో దాదాపు 10వేలకు పైగా పెళ్లిళ్లు జరుగుతాయని అంచనా.

## గుంజేడు ముసలమ్మ తల్లిని దర్శించుకున్న పాపాయ్య పేట ఆటో యూనియన్ సభ్యులు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 11.** చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామ ఆటో యూనియన్ మరియు జీబు యూనియన్ సభ్యులందరూ అందరూ అధ్యక్షుడు కొత్తపెల్లి రాజు ఉపాధ్యక్షుడు కన్నం విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు గుండేడు ముసలమ్మను దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలు, సందీప్ ,రాజేష్ ,అశోక్ ,అనిల్ ,మదర్ ,సారంగం, రాహుల్ ,స్వామి ,హరిబాబు ,విజయ్, అశోక్, సంతోష్ ,విష్ణు, శ్రీనివాస్ ,ప్రవీణ్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

**మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయించింది.**




**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 11.** ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనుంది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్-4 ద్వారా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రజావాణిపై ఎంపీడీవోలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది. ఆగస్టు 13వ తేదీన ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారికి శిక్షణ ఇవ్వనుంది.హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది.మండల నోడల్ అధికారులైన ఎంపీడీవోలు తప్పనిసరిగా ఈ శిక్షణకు హాజరు కావాలని తెలంగాణ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

